# విధి విధానం

రచన :
శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం.

రాత్రి ఎనిమిది గంటలయింది. కాంతారావు చేతిలో సూట్ కేస్ నుంచుకొని, రైల్వేస్టేషన్ చేరేడు. ఒక సెకండ్ క్లాస్ టిక్కెట్టు కొనుక్కొని, ఇంకా ట్రైన్ రానందున రైల్వే బుక్ స్టాల్ లో ఒక పత్రిక కొని, తిరగేయ సాగాడు. ఇంతలో ట్రైన్ వస్తూన్నదని సూచనగా బెల్ మ్రోగింది కాంతారావు పంట్లాము జేబులో నుండి ఒక సిగరెట్టు తీసి, వెలిగించాడు. పొగ గుప్పు గుప్పున పీల్చి ఒదల సాగాడు.

ప్లాట్ ఫారం అంతా రణగొణ ధ్వనులతో ప్రతిధ్వనిస్తూ, కోలాహలంగా వుంది. పోర్టర్లు హడావిడిగా ఇటూ అటూ తిరుగుతున్నారు. సిగరెట్లు, కిళ్ళీలు అమ్మేవారు ప్లాట్ ఫారమంతా కలియ తిరుగుతున్నారు.

ఆ సమయంలో పెద్దగా శబ్దం చేస్తూ, ట్రైన్ వచ్చి, ఒక్క కుదుపుతో ఆగిపోయింది. దిగే వారు, ఎక్కేవారుయొక్క కోలాహలంతో ప్లాట్ ఫారం నిండిపోయింది. రైల్వే లైసెన్స్ కూలీలు హడావిడిగా సామాన్లు మోస్తూ, తిరుగుతున్నారు. కాంతారావు ఒక సెకండ్ క్లాస్ కంపార్టుమెంట్ లోనికి ఎక్కాడు. ఆ కంపార్ట్ మెంట్ లో అట్టే జనం లేరు. ఎవరో ఇద్దరు బెంగాలీ దంపతులు, వారి పాపమాత్రం ఏమిటో మాట్లాడు కుంటున్నారు. కాంతారావు విశాలంగా బెడ్డింగు సీటుమీద పరచుకొని, సూట్ కేస్ ప్రక్కనుంచుకొని కూర్చొన్నాడు. కొంతసేపటికి బెల్ మ్రోగింది. ట్రైన్ మెల్ల మెల్లగా కదులుతూ, క్రమంగా వేగాన్నందుకొంది. చలికాలము కావడముచేత కిటికీలో నుండి చల్లటి గాలివీస్తోంది. కాంతారావు కిటికీ రెక్కలను మూసి, మొహంనిండా స్వెట్టర్ కప్పుకున్నాడు. మరికొంత సేపట్లో ఆతన్ని నిద్రాదేవత ఆవహించింది.

ఒక స్టేషనులో రైలు ఆగగానే కాంతారావు అకస్మాత్తుగా తెలివి వచ్చింది. కళ్లు నులుపుకుంటూ, బెర్త్ మీద నుంచి లేచి, కంపార్ట్ మెంట్ ఊచలు పట్టుకుని నిలబడ్డాడు. ఇంతలో బెల్ మ్రోగింది. ట్రైన్ కదులుతూన్న సమయములో ఒక ముసలాయన ఆదరాబాదరాగా ఆ కంపార్ట్ మెంట్ లోనికి ప్రవేశించాడు. కాంతారావాయనను పరిశీలనగా పరికించాడు. అయనకు ఏభై ఏళ్ళుండొచ్చు. వృద్ధాప్యానికి చిహ్నాలుగా శరీరమంతా ముడతనుపడి, జుత్తంతా తెల్లగా నెరసిపోయి వుంది. బట్టలన్నీ మాసికలుగా వున్నాయ్. ఆత్రుతగా ట్రైన్ ఎక్కడము వల్ల ఒగరుస్తున్నాడు. ఆయన కాంతారావు కెదురుగాయున్న సీటుమీద చతికిలబడ్డాడు. ఆయనదగ్గఱ సామాను లేవియూ లేవు. ఆయన కూడా కాంతారావుని పరీక్షగా చూశాడు.

కొన్ని నముషాలు మౌనంగా గడిచాయి. ఏవరూ ఏమీ మాట్లాడలేదు. కొంతసేపటికి కాంతారావే ఆయనతో సంభాషణ కలుపుతూ, "మీ పేరేమిటండీ?" అని ప్రశ్నించాడు.

"పరంధామయ్యా, నాయనా! నీ పేరేమిటి?" "నాపేరు కాంతారావు. నేను మద్రా

స్‌లో డాక్టర్‌గా వుంటున్నాను. మిమ్మల్ని జూస్తుంటే, మీ పేరు వింటూవుంటే మీరు నా ఆత్మీయులేమో అనిపిస్తోంది. అభ్యంతరం లేకపోతే మీరెవరో, మీ చరిత్ర ఏమిటో చెప్తారా?'' అని అడిగాడు శాంతారావు.

ఆ వ్యక్తి నవ్వాడు. ఆ నవ్వులో విచారానందాలు వ్యక్తమౌతున్నాయ్.

''చెప్తున్నాను, నాయనా! విను. నేను చిన్నప్పుడే తలిదండ్రులను గోల్పోయాను. కరుణార్ద్రహృదయుడైన చిన్నాన్న పోషణలో చదువును సాగించాను. నా చిన్నాన్నేమీ ధనికుడు కాదు. ఆ కారణము వలన నా చదువెక్కువకాలం సాగలేదు. మెట్రిక్యులేషన్‌తో చదువుకు స్వస్తిచెప్పి, చిన్నఉద్యోగంలో చేరేను. ఇంతలో చిన్నాన్న మరణించాడు. నేను చాలా రోజుల వరకు ఆ 'షాక్' లోనుండి కోలుకోలేక పోయేను. నన్ను తిరిగి మనుష్యునిగా చేసిన వ్యక్తి విశాలక్షి!

''విశాక్షి ఎవరో అని ఆశ్చర్యపడుతున్నావు కదూ! ఆమె నాతోపాటు మెట్రిక్యులేషన్ వరకు చదివింది. తర్వాత ఆమెకూడా మానివేసింది. దుఃఖాబ్ధిలోనున్న నన్నామె ఓదార్చి, జీవితమంటే ఏమిటో చెప్పింది. స్నేహితుల ఒత్తిడివల్ల నేను విశాలాక్షిని వివాహం చేసుకొన్నాను. మా గృహస్థాశ్రమ జీవితం సాఫీగా గడచిపోయింది. కొన్నాళ్ళకు విశాలాక్షి ఒక ఆడ శిశువునుకూడా ప్రసవించింది. ఆమే 'శాంత.'

''ఇలావుండగా నేను పని చేస్తూన్న కంపెనీ దివాలా తీసింది. నాకు బ్రతకడానికి ఆధారం దొరకలేదు. ఎవరూ నాకు పని ఇవ్వడాని కిష్టపడ లేదు. ఇంట్లో ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఒకరోజు తింటే మరొక రోజు ఉపవాసం. అప్పటికి శాంత పదేళ్ళపిల్ల. చాలా అందముగాను, చురుకుగాను వుండేది. అమితాసక్తితో మంచి మార్కులు తెస్తూ, స్కూల్లో చదువుతూండేది. డబ్బిబ్బంది వలన స్కూలు జీతం కట్టలేకపోయాను. దాంతో దాని పేరు కొట్టేశారు.

''ఇంట్లో పరిస్థితి నానాటికీ దిగజారసాగింది. కూలీ నాలీ చెయ్యడానికి నామోషి అనిపించేది. 'పోనీ బిక్షమెత్తుదామా' అంటే అది 'పూవులమ్మిన ఊర్లో కట్టెలమ్మినట్లే' వుంటుంది. పరిస్థితులు విషమించాయి. ఇంట్లో పరిస్థితి మరి చూడలేక పోయాను. ఆ రోజు ...అదే నన్ను ఎప్పుడూ తలవని పని చేయించిన రోజు. అహారం లేకుండా కటికి మంచినీళ్లు త్రాగి, ఇంటిల్లిపాదీ పడుకొన్నాము. నాకు మాత్రం నిద్రపట్టలేదు. అప్పటి మా స్థితి

(తరువాయి 23వ పేజీలో)


కథాంజలి

[చక్కని కథల మాసపత్రిక]

స్థాపితము 1958.

విడి ప్రతి. — 25 న. పై.

సంవత్సర చందా. — రూ. 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గింబాతమ్స్, స్వదేశమిత్ర బుక్‌స్టాల్స్‌లలోనూ దొరుకును.

(6వ పేజీ తరువాయి)

ఆలోచిస్తే, లోకంమీద పట్టరాని కోపం, అసహ్యం కలిగాయి నాకు. ఎవరో ప్రేరేపించనట్లు లేచాను. తలుపు తెరచుకొని వీధిలోకి కాలుపెట్టాను. నా పాదాలు నాకు తెలియకుండానే ఒక ధనవంతుని యింటివైపు లాక్కుపోయాయి.

'' నిశీధి నిశ్శబ్దాన్ని రాజ్యమేలుతోంది చీకటి. ఎక్కడో తప్పించి అంతా చీకటే. చీమ చిటుక్కుమన్నా వినిపించేటంత నిశ్శబ్దం. మానవాళిని నిద్రాదేవి తన ఒళ్లోపడుకోబెట్టి, జోకొడుతోంది' ఆ సమయంలో, భయంకర నిశీధిలో, ఒణుకుతున్న శరీరంతో, కంపిస్తూన్న మనస్సుతో వీధిలోని నడచాను.

''కాని దురదృష్టదేవత నన్నింకా ఒదలలేదు. నన్నొక బీటులోనున్న కానిస్టేబిల్ అటకాయించాడు. అనుమానాస్పదమైన నా నడక, ప్రవర్తన కానిస్టేబుల్‌కి అనుమాన కారణమైంది. ఫలితం! సెంట్రల్ జైల్లో, ఇనుప కటకటాల మధ్య, గాడాంధకారమైన గదిలో బంధితుడనైనాను. నాభార్య, శాంత ఏమయినారో నాకు తెలియదు.

''ఇవాళే నాకు విడుదలకు 'ఆర్డర్' వచ్చింది గాబోలు, విడుచిపెట్టారు! నా భార్య,కుమార్తె గురించి అన్నిచోట్ల వాకబు చేశాను. వారేమయ్యారో నాకు సమాచారం దొరకలేదు. అందువలన వాళ్ళకోసం కలకత్తా వెళ్తూన్నాను.''

పరంధామయ్య చెప్పడం ముగించి, గట్టిగా నిట్టూర్పు విడిచాడు.

కాంతారావు ఆనందాశ్చర్యాలతో లేచాడు. గౌరవభావంతో పరంధామయ్యకు నమస్కరించి,''అహా! విధివిధానం ఎలావుందో! కనబడరనుకున్న మీరు యిలా తలవని తలంపుగా, అకస్మాత్తుగా నాకు యీ ట్రైన్‌లో కలవడం దైవలీలే! నేను మీ అల్లుణ్ని. ఆశ్చర్యపోకండి. మీ కుమార్తె శాంతభర్తను నేనే! వాళ్ళని నేనెలా కలసుకున్నానో చెబుతా వినండి.

''ఒకనాడు నేను 'డిస్పెన్సరీ' కెళ్ళగానే ఒక అమ్మాయి అశ్రుపూరిత నయనాలతో నాకు నమస్కరిస్తూ ''డాక్టర్‌గారూ! అమ్మ చాలా ప్రమాదావస్థలో నుంది. మీరు వెంటనే మందియ్యండి'' అంది.

''నేను ఆ అమ్మాయితో కలసి ఒక పూరింటికి వెళ్ళాను. అక్కడ ఆ అమ్మాయి తల్లి స్మారకంతప్పి పడివుంది. నేను వెంటనే ఆమెను పరీక్ష చేసి, ఒక ఇంజెక్షన్ యిచ్చి, ఆ అమ్మాయిన జాగ్రత్తగా చూడమని చెప్పి డిస్పెన్సరీకొచ్చాను. కాని నా మనస్సంతా వాళ్ళమీదే వుంది. సాయంకాలం తిరిగి ఆమెను పరీక్షించాను. ఇలా కొన్నిరోజులకి ఆమె వ్యాధినుండి కోల్కొంది. కాని నేను మాత్రం వాళ్ళదగ్గరికి వెళ్ళడం మానలేదు.

''ఒకనాడు 'మీ కథేమిట'ని వారిని అడి

---

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులు కాదు. —సంపాదకుడు.

గాను. [illegible] తమ కథంతా చెప్పారు. వారెవరో కాదు మీభార్య విశాలాక్షి, కుమార్తె శాంత. అంతావిని నేను వారిపై జాలిపడ్డాను. రోజూ ఒకమారు వారి దగ్గరికెళ్ళి పరామర్శించి వస్తూండేవాణ్ణి.

"కాని లోకం ఊరుకుంటుందా? నేను ఆ అమ్మాయిని ఉంచుకొన్నానని అందరూ చెప్పుకో సాగారు. నేను వినలేక పోయేను. అందువల్ల ఒక రోజు శాంతని 'నన్ను పెళ్ళి చేసుకోవడానికి నీ కిష్టమేనా?' అని అడిగాను. ఆమె సమ్మతించింది. తర్వాత విశాలాక్షమ్మగారి అనుమతితో మా ఇద్దరికీ వివాహం జరిగింది. పెళ్ళికి మీరు లేకపోవడము అందర్నీ విచారంలో ముంచివేసింది. నేను పనిమీద కలకత్తా వెళ్తున్నాను. దైవలిఖితంవలన అనుకోకుండా మీరు నాకు తారసపడ్డారు" అని కథను ముగించాడు కాంతారావు.

పరంధామయ్యగారి ముఖం వేయిజ్యోత్స్నల ప్రకాశంతో ప్రకాశించ సాగింది. ఆనందోద్వేగాలతో శరీరము, మనస్సు పొంగుతూండగా ఆయన కాంతారావు చేయిపట్టుకొని, మృదువుగా స్పృశించాడు!

**Form IV** **(Rule 8)**

**STATEMENT ABOUT OWNERSHIP OF 'KATHANJALI' (Telugu)**

**(As Prescribed in the Registration of Newspapers (Central) Rules, 1956)**

1. Place of Publication .... 32, Krishnappa Naik Tank St., Madras-1
2. Periodicity of its Publication .... Monthly
3. Printer's Name .... V. Kuppuswamy Chetty, Bharathmatha Press
   Nationality .... Indian
   Address .... 39, Anderson St., Madras-1
4. Publisher's Name .... A. N. Raghavachar
   Nationality .... Indian
   Address .... 32, Krishnappa Naik Tank St., Madras-1
5. Editor's Name .... A. N. Raghavachar
   Nationality ... Indian
   Address .... 32, Krishnappa Naik Tank St., Madras-1
6. Names & Addresses of individuals who own the Newspaper and partners or shareholders holding more than one per cent of the total capital. } A. N. Raghavachar (Sole Proprietor)

I, A. N. Raghavachar, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

A. N. RAGHAVACHAR
*Signature of Publisher.*

Dated 10—3—63.